**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 21 ఆగష్టు, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : ఎన్.ఓ.బి. నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ...**

విశాఖ జిల్లా రాంబిల్లి వద్ద నేవెల్ ఆల్టనేటివ్ ఆపరేషన్ బేస్ (ఎన్ఏఒబి)లో నిర్వాసితులు, మత్స్యకారులు వేలాది మంది గత 18 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. 5 గ్రామాల ప్రజలు ఈనెల 20వ తేదీన సుమారు 5000 మంది నిర్వాసితులు తమ గ్రామాల నుండి యలమంచిలిలోని స్పెషల్ డిప్యూటీ కార్యాలయం వరకు 25 కి.మీ. పాదయాత్ర జరిపి తమ నిరసన తెలిపారు.

కేంద్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఎన్ఏఒబి ప్రాజెక్టు వలన ఆయా గ్రామ ప్రజలు సుమారు 4800 ఎకరాల భూములను, సముద్రతీరాన్ని, శారద, వరాహ నదుల ప్రాంతాన్ని, గ్రామాలను కోల్పోయారు. 2005 సం॥ నుండి నిర్వాసితులుగా మారారు. ఈ నేవెల్ బేస్ నిర్వాణంలో వేల్పుగొండుపాలెం, దేవళ్ళపాలెం, పిసినిగొట్టిపాలెం, రేవువాతాడ గ్రామాలను నుండి 472 కుటుంబాలను ఎన్వోబి కాలనీకు తరలించారు. అక్కడ కనీస సదుపాయాలుగానీ, మౌళిక వసతులుగానీ కల్పించకపోవడంతో ఈ ప్రజలంతా దుర్భర జీవితాలను గడుపుతున్నారు. బంగారమ్మపాలెం, కొత్తపట్నం, యాతకొత్తపట్నం, ఓడనర్సాపురం, కొప్పుగుంటపాలెం గ్రామాలను ప్రభావిత గ్రామాలుగా గుర్తించారు. కానీ వారికి రావాల్సిన పూర్తిస్థాయి నష్టపరిహారాలను సక్రమంగా నేటికీ అమలు చేయలేదు. 2011లో ప్రభుత్వ అధికారులకు, నిర్వాసితుల మధ్య నష్టపరిహారం, ఉపాధి, జెట్టీ నిర్మాణం, కేంద్రీయ పాఠశాల, ఆసుపత్రి నిర్మాణం, తదితర 13 అంశాలపై ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలోని అనేక అంశాలు నేటికీ అమలు చేయలేదు. పైగా నేడు సముద్రంలో డ్రెడ్జింగ్‌చేసేందుకు పైపులైను, నేవీ బ్రిడ్జిని నిర్మించి మత్స్యకారులకు ఉన్న జీవనభృతిని కూడా లేకుండా చేస్తున్నారు. నేవీకి ప్రక్కనే ఉన్న కొత్తపేట, చినకలవలాపల్లి గ్రామాలలో భూములు, వృత్తులు కోల్పోయినా ఈ గ్రామాలను నేటికీ ప్రభావిత గ్రామాలుగా గుర్తించలేదు. నేడు నేవీ పరిసర ప్రాంతం చుట్టూ ప్రహరీగోడ నిర్మించడం వల్ల దాదాపు 2000 ఎకరాలు భూములు ముంపుకు గురౌతున్నాయి. కావున ఈ గ్రామాలను కూడా ప్రభావిత గ్రామాలుగా గుర్తించాలి. వీరి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి, అధికార్ల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువచ్చినా పరిష్కారానికి నోచుకోలేదు.

ఎన్ఏఒబి వల్ల నిర్వాసితులకు జరిగే నష్టపరిహారానైన్నా రాష్ట్ర ప్రభత్వం నుండి తగిన ప్రతిపాదనలు పంపిస్తే ఆ నిధులను మంజూరు చేస్తామని గతంలో రక్షణ మంత్రిగా ఎ.కె.ఆంటోని సిపిఎం ఎం.పీ. తపన్‌సెన్

(.....2వ పేజీ)

అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం వీరికి జరిగే నష్టాన్ని సరిగా అంచనా వేసి, సకాలంలో పరిహారాన్ని అందించలేదు. అంతేకాకుండా మత్స్యకార గ్రామాలైన కొత్తపట్నం, వాడనర్సాపురం, బంగారమ్మపాలెం దగ్గర ఫిషింగ్ జెట్టీ నిర్మాణానికి 15రోజుల్లో సర్వేచేసి నిర్ధారిస్తామని, నేటి వరకు స్థలపరిశీలన కూడా చేయలేదు. ఇప్పుడు మళ్లీ తీరం వెంబడి మరో 150 ఎకరాలు భూములను కలుపుకుని డ్రెడ్జింగ్ కోసం పైప్‌లైన్‌ను వేస్తున్నారు.

నాబ్ నిర్మాణం చేపడుతున్న ఎల్&టి, నవయుగ తదితర కంపెనీల్లో వేల మంది స్థానికేతరులు ఉపాధి కల్పిస్తున్న కంపెనీలు, నాబ్ కోసం సర్వం కోల్పోయిన నిర్వాసితులకు మాత్రం కనీసం కూలిపనులు కూడా ఇవ్వడంలేదు. దీంతో నిర్వాసితులు, స్థానికులకు ఉపాధి లేక వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేవీ నిర్మాణ పనుల్లో నిర్వాసితులకు ఉపాధి కల్పిస్తామని నాడు ఒప్పందంలో పేర్కొన్నారు.

**(1)** ఒప్పందం జరిగిన 13 అంశాలను అమలు చేయాలి.

**(2)** ఉపాధి కోల్పోయిన వారికి ఉపాధి కల్పించాలి.

**(3)** నిర్మాణ పనుల్లో నిర్వాసిత కుటుంబాల వారికి అవకాశం కల్పించాలి.

**(4)** కొత్త కలువాలపల్లి, కొత్తపల్లి గ్రామాలను ప్రభావిత గ్రామాలుగా నోటిఫై చేయాలి.

**(5)** నిర్వాసిత కుటుంబాలకు ఎన్ఏఓబి నిర్మాణ పనుల్లో 90 శాతం ఉపాధి, క్లాస్–4 శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి.

పై సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు నిధుల రాబట్టేలా వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి